ఆకాశవాణి హైదరాబాద్

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 30.09.2024 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. జాబ్ కేలండర్ ప్రకారం రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు నిరంతరంగా కొనసాగిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.
2. అందరూ ఆరోగ్యంగా ఉంటేనే దేశం ఆరోగ్యంగా ఉంటుందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఈరోజు పోషణ ఆరోగ్య జాతర కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లాలో ప్రారంభించారు.
3. బిఆర్ఎస్ పార్టీ కాళేశ్వరం పేరుతో లక్ష కోట్ల రూపాయల అవినీతి చేస్తే కాంగ్రెస్ పార్టీ మూసీ నది పేరుతో లక్షన్నర కోట్ల రూపాయలు దుర్వినియోగం చేస్తోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేసారు.
4. హైదరాబాద్, విజయవాడ నగరాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు రెండు ఎలక్ట్రిక్ బస్సులను TGSRTC ఈరోజు లాంచనంగా ప్రారంభించింది.

--------

DSC:

జాబ్ కేలండర్ ప్రకారం రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు నిరంతరంగా కొనసాగిస్తామని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. విద్యా వ్యవస్థను పటిష్టం చేసేలా, నిరుద్యోగ సమస్యను పరిష్కరించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి చెప్పారు. మెగా DSC ఫలితాలను ముఖ్యమంత్రి హైదరాబాద్ లోని సచివాలయంలో ఈ రోజు ప్రకటించారు. ఎంపికైన 11 వేల 62 మంది అభ్యర్ధుల జాబితాను ప్రకటించారు.

 ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాదిలోగా 60నుంచి 65వేల పోస్టుల భర్తీకి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్ల ముఖ్యమంత్రి తెలిపారు.

విద్య,

ఉపాధ్యాయ నియామకాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని చెప్పిన ముఖ్యమంత్రి గురు కుల విద్యా సంస్థలలో విశ్వవిద్యాలయ స్థాయి సదుపాయాలు కల్పించే దిశగా కృషి చేస్తున్నట్టు చెప్పారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు, 100 శాసనసభ నియోజక వర్గాల్లో ఒక్కొక్కటి చొప్పున 12వేల 5వందల కోట్ల రూపాయిలతో సదుపా యాలు కల్పించనున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

--MSL

జాతర

అందరూ ఆరోగ్యంగా ఉంటేనే దేశం ఆరోగ్యంగా ఉంటుందని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.కరీంనగర్ జిల్లా మానకొండూరు మండల కేంద్రం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లొ పోషణ ఆరోగ్య జాతర కార్యక్రమాన్ని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఈరోజు ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు మంచి పోషకహారం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చే స్తుందని తెలిపారు. ఈ పోషణ ఆరోగ్య జాతర ఒక ఉద్యమం అన్నారు. పోషకాహారం తీసుకోకపోవడం వల్ల సికిల్ సెల్ లాంటి వ్యాధుల బారిన పడుతున్నారని సీతక్క తెలిపారు. రైతులు రసాయనాలు,పురుగుమందులు ఉపయోగించుకుండా, సేంద్రియ పద్ధతిలో పంటలు పండించాలి అని కోరారు.రవాణాశాఖమంత్రి పొన్నం ప్రభాకర్ మా ట్లాడుతూ తల్లి బిడ్డ ల సంరక్షణ తో పాటు తీసుకువాల్సిన ఆహార ఆహార పదార్థాల గురించి వివ రించారు.తెలంగాణ వ్యాప్తంగా రక్త బలహీనత గల పిల్లలు ఉండటానికి వీలు లేదు అని ప్రత్యేక కా ర్యక్రమం చేపడుతున్నారు.

పిటిసి కరీంనగర్

కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి తెలిపారు.
గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలనుకోరారు.
రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో సోమవారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. గ్రామంలో సరైన ధ్రువపత్రాలు,నంబర్ ప్లేట్లు లేని 21ద్విచక్ర వాహనాలు , ఆటో స్వాధీనం చేసుకున్నట్టు ఆమె తెలిపారు.

పిటీసి రాజన్న సిరిసిల్ల జిల్లా,

యాడ్ సంజయ్

బిఆర్ఎస్ పార్టీ కాళేశ్వరం పేరుతో లక్ష కోట్ల రూపాయల అవినీతి చేస్తే కాంగ్రెస్ పార్టీ మూసీ నది పేరుతో లక్షన్నర కోట్ల రూపాయల దుర్వినియోగానికి పాల్పడుతోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు.
కరీంనగర్ లో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మీడియా తో మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ అవినీతి పార్టీలన్నారు. రాష్ట్రంలో ఉద్యోగుల జీతాలకు నిధులు లేవని,మూసీ ప్రక్షాళన పేరుతో అప్పు తెచ్చి దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు పెద్దలు అక్రమంగా కట్టుకున్న నిర్మాణలను తొలగిస్తారనుకుంటే హైడ్రా పేరుతో పేద ప్రజల ఆస్తులను కూలగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పిటిసి కరీంనగర్

బండి సంజయ్ కరీంనగర్

మహాత్మాగాంధీ ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రారంభించారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.

స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం లో భాగంగా కరీంనగర్ లోని సప్తగిరి కాలనీలో నగర మేయర్ యాదరిగి సునీల్ రావు, జిల్లా కలెక్టర్ పమెలా సత్పతి తో కలిసి రోడ్లు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి సదుద్దేశంతోతీసుకు వచ్చిన స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా విజయవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు.అనంతరం పారిశుధ్య కార్మికులను సన్మానించారు. వారికి బీమా, హెల్త్ కార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మేయర్ యాదగిరి సునీల్ రావు, కమిషనర్ చాహత్ బాజ్ పేయి ఇతర అధికారులు పాల్గొన్నారు.

పిటిసి కరీంనగర్

BSNL
BSNL
ఆవిర్భావ రజతోత్సవ వేడుకలు ఈ రోజు నుంచీ జరుగుతున్నాయి.ఈ సాయంత్రం హైదరాబాద్ లో టెలీఫోన్ భవన్లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ సర్కిల్ CGM G. రత్నకుమార్ ఈ వేడుకలను లాంఛనంగా ప్రారంభిస్తారు.ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నగరంలోని విద్యార్థులకు క్రీడలు,సాంస్కృతిక విభాగాల్లో పోటీలు నిర్వహించారు.

BSNL హైదరాబాద్ పరిధిలో 156 ఎక్స్చేంజిల ద్వారా 2 లక్షల 13 వేల 21 కనెక్షన్లకు సేవలు అందిస్తున్నారు. హైదరాబాద్ వ్యాప్తంగా 1500ప్రాంతాల్లో వినియోగదారులకు BSNL 4జి అప్ గ్రేడేషన్ సేవలు అందిస్తున్నారు.

పీఎన్

పోషణ మాసోత్సవాలురాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్వాడి కేంద్రాలలో పోషణ మాసోత్సవాలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్టు,రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి లక్ష్మి రాజం తెలిపారు. గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు.

సౌండ్ బైట్

పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా

మందుపాతర

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దు చత్తీస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో నిన్న మావోయిస్టులు అమర్చిన మందు పాతర పేలడంతో ఐదుగురు సీఆర్పీఎఫ్ జవాన్లకు గాయాలయ్యాయి.ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు.జిల్లా సరిహద్దు చెక్ పోస్టుల వద్ద భద్రత పెంచి మావోయిస్టుల కదలికలపై నిఘా పెంచారు.

పీటీసీ భద్రాద్రి కొత్తగూడెం

హైడ్రా హైకోర్టు

సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ లో చేపట్టిన కూల్చివేతలపై దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో ఈ రోజు విచారణ జరిగింది. ఈ విచారణకు కమిషనర్ రంగనాథ్ వర్చువల్ గా హాజరయ్యారు. అమీన్పూర్తహసీల్దార్హైకోర్టుకు హాజరై వివరణ ఇచ్చారు. శని, ఆదివారాలు, సూర్యాస్తమయం తర్వాత ఎందుకు కూల్చివేతలు చేపడుతున్నారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆదివారం ఎందుకు పని చేస్తున్నారని, సెలవుల్లో నోటీసులు ఇచ్చి అత్యవసరంగా కూల్చివేతలు చేపడుతున్నారని ప్రశ్నించింది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ పేరుతో సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తారా అని హైకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ నేతలను సంతృప్తి పరిచేందుకు చట్టవిరుద్ధంగా పనిచేయవద్దని సూచించింది. ఆదివారం కూల్చివేతలు చేపట్టడం హైకోర్టు తీర్పునకు వ్యతిరేకమని, అధికారులు చట్టవిరుద్ధంగా పనిచేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. విచారణను అక్టోబర్ 15 తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు యథాతథ స్థితి కొనసాగించాలని సూచించింది.

డెస్క్

ఈ బస్

హైదరాబాద్, విజయవాడ మధ్య రెండు ఎలక్ట్రిక్ బస్సులను TGSRTC ఈరోజు ప్రారంభించింది. రెండు నగరాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు ORR మీదుగా ఈ బస్సులను నడపాలని సంస్థ నిర్ణయించింది. మొదటి దశలో భాగంగా రెండు ఈ-గరుడ బస్సులను ప్రారంభించారు. ఈ బస్సులు బీహెచ్ఈఎల్రామచంద్రపురం, మియాపూర్, నిజాంపేట క్రాస్ రోడ్స్, సైబర్ టవర్స్, గచ్చిబౌలి ఓఆర్ఆర్ మీదుగా విజయవాడకు చేరుకుంటాయి. విజయవాడ మార్గంలో వెళ్లే ప్రయాణికులు ఈ బస్సులను వినియోగించుకుని క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సంస్థ సూచించింది. http://tgsrtcbus.in వెబ్సైట్ ద్వారా ముందస్తు రిజర్వేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ మేరకు సోమవారం ఎక్స్ వేదికగా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ విషయాలు వెల్లడించారు.

డెస్క్

స్వచ్ఛతా హి సేవ

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛతా హీ సేవా-2024" కార్యక్రమం సిద్దిపేట జిల్లాలోని 499 గ్రామపంచాయతీలు, 5 మున్సిపాలిటీల్లో కొనసాగుతున్నాయి. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని సానిటరీ ఇన్స్ పెక్టర్ వనిత తెలియజేశారు.

సౌండ్ బైట్ .....

పీటీసి, సిద్దిపేట

సంపూర్ణత అభియాన్ భూపాలపల్లి

సంపూర్ణత అభియాన్ లో భాగంగా భూపాల్ పల్లి జిల్లాలోని పలిమెల మహా ముత్తారంలో లక్ష్యా నికి అనుగుణంగా భూసార పరీక్షలు నిర్వహించామని భూపాలపల్లి జిల్లా వ్యవసాయ అధికారి వి జయభాస్కర్ అన్నారు. ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ...

సౌండ్ బైట్

పీటీసీ, భూపాలపల్లి

ఇంటర్నెట్ ఆసిఫాబాద్

ఈనెల 4న ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండలం చెలరేగిన అల్లర్ల కారణంగా సామాజిక మాధ్యమాలను కట్టడి చేసే ఉద్దేశంతో జిల్లా యంత్రాంగం జిల్లా వ్యాప్తంగా ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు.పరిస్థితులు కొంత సద్దుమణిగిన తర్వాత కాగజ్ నగర్ డివిజన్ లోని అన్ని మండ లాలకు ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలోని ఆసిఫాబాద్ తోపాటు రెబ్బెన,వాంకిడి మండలాలకు, ఇంటర్నెట్ సేవలు పునరుద్ధరించారు. కానీ ఏజెన్సీ మండలాలైన కెరమెరి, తీర్యాని, జైనూర్, సిర్పూర్ (యు),లింగాపూర్ మండలాలు ఇంటర్నెట్ సేవలు నేటికీ పునరుద్ధరించలేదు. దీనివల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ మండలాల్లో గత 26 రోజులుగా మీసేవ సెంటర్లతోపాటు, ఆన్ లైన్ సెంటర్ల సేవలు నిలిచిపోయాయి. ఇంటర్నెట్ సేవల పునరుద్ధరించాల్సిందిగా సర్వీసు ప్రొవైడర్లను కోరామని రెండు రోజుల్లో ఇంటర్నెట్ సేవలు పునరుద్ధరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఆసిఫాబాద్ జిల్లా పిటిసి